జయంతి తే సుకృతినో రససిద్ధాః కవీశ్వరాః

# జయంతి

త్రైమాసిక సాహిత్య సాంస్కృతిక వైజ్ఞానిక పత్రిక



సంపుటి 4 సంచిక 1 జనవరి - మార్చి 2007

త్రైమాసిక సాహిత్య సాంస్కృతిక వైజ్ఞానిక పత్రిక

# జయంతి

సంపుటి 4 సంచిక 1

**జనవరి - మార్చి 2007**

**సంపాదక సలహా మండలి**

**శ్రీ పాత్తూరి వెంకటేశ్వర రావు (అధ్యక్షులు)**

సభ్యులు :

**ఆచార్య ఐ.వి. చలపతిరావు**

**ఆచార్య జె. రాఘవేంద్రరావు**

**శ్రీ సి.హెచ్. రాజేశ్వర రావు**

**డా. జి. లక్ష్మణరావు**

**శ్రీమతి సుజాత గోపాల్**

ముఖ్యసంపాదకుడు

**శ్రీ జువ్వాడి గౌతమరావు**

సంపాదకుడు

**డా. కొండలరావు వెల్చాల**

కార్యనిర్వాహక సంపాదకుడు

**డా. పి. సుధాకర్ రావు**

సంయుక్త సంపాదకులు

**ఆచార్య కోవెల సంపత్కుమారాచార్య**

**ఆచార్య ఎస్వీ రామారావు**

**జయంతి**

విడి సంచిక వెల రూ. 50/- $ 5

విశాలాంధ్ర బుక్ హౌస్‌తో సహా అన్ని ముఖ్యమైన బుక్ హౌస్‌లలో లభించును

ప్రచురణ

**సిస్టర్ నివేదిత ఫౌండేషన్ వారి**

**విశ్వనాథ సాహిత్యపీఠం**

11-4-654/3, రెడ్‌హిల్స్,

లక్డీకాపూల్, హైదరాబాదు - 500 004

ఫోన్ : 23396358, 23305134

**website : www.ejayanthi.com**

ముద్రణ :

**PARTHASARATHI PRINTERS**

Nallakunta, Hyderabad.

Phone : 66108206 / 9246508206

# సంపాదకీయం

నవసంవత్సర సందర్భంగా ఏమి రాయలో, ఎందుకు రాయలో తోచడం లేదు.

రాసిందే రాస్తున్నాం చాలా వరకు, చెప్పిందే చెబుతున్నాం, విన్నదే వింటున్నాం, చేసిందే చేస్తున్నాం.

ఇది ఛాదస్తం కాక, సనాతనం కాక, సాంప్రదాయం కాక, పరంపర కాక మరేమిటి?

ఛాదస్తమంటే, సనాతనమంటే, సాంప్రదాయమంటే, పరంపరంటే రిపిటీషన్ కదా, రెప్లికేషనే కదా. అది మంచిదే అయితే మనం వ్యంగ్యంగా, పరిహాసంగా మాట్లాడం దాని గురించి, కాకపోతే మాట్లాడుతాం.

ఏ కాలం కూడా అంతా మంచిదీ కాదు, అంతా చెడుదీ కాదు, కొంత మంచిదవుతుంది, కొంత చెడుది. ఏ కాలం వారు కూడా అంతా మంచి వారు, అంతా చెడ్డవారు కారు, ఒక కాలాన్ని, ఆ కాలం వారిని సదరుగా, సగటుగా నిందించుటకైనా, ప్రశంసిచుటకైనా.

మరి ఇపుడు జరుగుతున్నదంతా మంచిదా అపుడు జరిగిన దాన్ని అంతగా నిందించుటకు? ఇపుడు జరుగుతోన్నదంతా అభ్యుదయమా అపుడు జరిగిందంతా కాదనుటకు? ఇపుడంతా అంతటా చెడే జరుగుతోందని అంటున్నారు కదా, చెడు గురించే రాస్తున్నారు కదా. ఆ కాలమే ఈ కాలం కన్నా కాస్తో కూస్తో మంచిదని అనుకుంటున్నారు కదా అకడకడా. తుద కొచ్చి అప్పటి నైజాం రాజ్యం కూడా ఇప్పటంత పాడుదికాదంటున్నారు కదా అపుడపుడూ.

ఏదీ పదే పదే చేస్తే అది ఛాదస్తమని, సాంప్రదాయమని, సనాతనమని అన్నాం కదా మొదట. అపుడే కాదు ఇపుడు కూడా అదే జరుగుతోందని అంటున్నారు కదా మరి. చెడే పదే పదే చేస్తున్నారు మంచి గురించి మాట్లాడుతూ. అలా చేయడం, అలా మాట్లాడడం ఛాదస్తంకాదా? చెడు సాంప్రదాయం కాదా?

ఆ ఛాదస్తంలో, ఈ ఛాదస్తంలో ఏది మేలని, మెరుగని నిర్ణయిద్దాం? రెండూ దాదాపు ఒకేలాంటి వయినపుడు ఏది కాస్త మెరుగో, మేలో దాని వైపే కదా మొగ్గు చూపుతాం? ఎపుడయితే రెండింటిలో చెడు ఉందో, దేంట్లో ఎక్కువో, దేంట్లో తక్కువో, దానిని బట్టే కదా నిర్ణయిస్తాం. కాస్త సావధానంగా ఆలోచిస్తే, నిస్పక్షపాతంగా విచారిస్తే ఇప్పటికన్నా అపుడు చెడు కాస్త తక్కువే నేమో ననే రోజులొచ్చాయి. అలా అనడం కూడా జరుగుతోంది అచటచటా, అపుడపుడూ. అధునాతనమా కావలిసింది అభ్యుదయామా? అభ్యుదయం కాని అభివృద్ధి కానీ, అధునాతనమే కానీ అదెందుకు, ఎవరికొరకు?

అపుడు సవ్యతెక్కువ నవ్యత తక్కువేమో, ఇపుడు నవ్యతెక్కువ సవ్యత తక్కువేమో?
అపుడు విలువలెక్కువ విలువైనవి తక్కువేమో, ఇపుడు విలువైనవెక్కువ విలువలు తక్కువేమో?
అపుడు సుఖం తక్కువ శాంతి ఎక్కువేమో, ఇపుడు శాంతి తక్కువ సుఖం ఎక్కువేమో?
అపుడు ధనం తక్కువ ఆరోగ్యమెక్కువేమో, ఇపుడు ధనమెక్కువ ఆరోగ్యం తక్కువేమో?
అపుడు విద్య తక్కువ వివేకమెక్కువేమో, ఇపుడు విద్యెక్కువ వివేకం తక్కువేమో?

అని ఆ కాలం వారు ఈ కాలం గురించి, ఈ కాలం వారి గురించి అనుకోవడంలో తప్పుందా అని అనిపిస్తోంటుంది ఒక్కొక్కతూరి. ఈ కాలపు అతిగా ఉట్టికెక్కింపబడుతోన్న, ఊరేగింపు తీయబడుతోన్న నవ్యత

గురించి, ఆధునికత గురించి. అది సాంకేతికపరంగా నిజమేనేమోకాని సంస్కారపరంగా నిజమా? విద్యా పరంగానిజమేమోకాని, వినయ, వివేక, వికాసపరంగా నిజమోనని కాస్త ఆలోచించవలసిన అవసరమేర్పడిందిపుడు.

ఆరోగ్యపరంగా కాక కేవలం ఆర్థిక పరంగా చూచినా ఏ సమాజంలో ఉత్పత్తితోపాటు విభజన బాగుంటుందో, ఆ ఉత్పత్తి కొందరి బాగోగులకు కాక అందరి బాగోగులకు వర్తిస్తుందో ఆ సమాజం మంచిది, ప్రగతిశీలమయింది యనబడుతుంది. ఇపుడు ఈ సమాజం అలాంటిదేనా? అందరి బాగోగులకు సంబంధించిందేనా?

తక్కినవన్నీ ఒకనాటి సమాజంలో ఎలాగున్నా, అవి ఎంతో కొంత తక్కువో ఎక్కువో ఉన్నా, ఆ సమాజం ఆరోగ్య ప్రకారం కాకున్నా కనీసం ఆర్థికపరంగానైనా మంచిదని తేల్చాలి కదా మరి మనం. ఈ యుగంలో ఉత్పత్తి ఎంతోకొంత పెరిగితే పెరగొచ్చు ఆ యుగంకన్నా, విభజన కూడా ఎంతోకొంత పెరిగితే పెరగొచ్చు. మనం చూడాల్సింది అది మాత్రమే కాదు. శాస్త్రం, సాంకేతికం ముందడుగు వేస్తుంది గనుక అది ఎలాగూ పెరిగి తీరుతుంది. చూడవలసిందల్లా నిష్పత్తి. పెరిగిన ఉత్పత్తిలో ఒక ధనికునికి, ఒక దరిద్రునికి విభజనలో భాగమెంతని, నిష్పత్తి ఎంతని. నిష్పత్తి రీత్యా చూస్తే ఈ యుగానికి వెనకటి యుగానికి తేడా అట్టేలేదేమో. ఏ కాలాలకు చెందిన ప్రగతినైనా మనం ప్రధానంగా ఆ కాలాలకు చెందిన సంస్కారంతో, సంస్కృతితో బేరీజు వేయాలి కాని కేవలం మీది మీది మెరుగులతో కాదు. ప్రధానంగా దానిని క్షేమంతో, సంక్షేమంతో బేరీజు వేయాలి కాని తక్కిన వాటితో కాదు. తక్కినవన్నీ ప్రధానమైనవీ కావు, సుస్థిరమైనవీ కావు. మనం కోరినా కోరకున్నా అవి మారుతూనే ఉంటాయి. ఈ ప్రకారం ఆయా కాలాలను, ఆయా కాలాలవారిని బేరీజు వేస్తే కొత్త కాలాల కన్నా పాత కాలాలే ఎంతో కొంత మేలేనేమోనని యనిపిస్తోంటుంది అపుడపుడూ, కొత్తవారి కన్నా కాస్తోకూస్తో పాతవారే మేలేమోనని.

ఈ మధ్య ఒకరెవరో అన్నారు "మనిషి కోతి నుండి పుట్టాడని అనడం అప్పటి మనిషికి వర్తిస్తుందో లేదో కాని ఇప్పటి మనిషికి మాత్రం అక్షరాలా వర్తిస్తుంది" అని. మనం దానిని అక్షరాలా ఋజువు చేస్తున్నమా యని ప్రశ్నించుకోవడానికి సమయ మాసన్నమయిందని యనిపిస్తోంది. సంస్కృతీ పరంగా, క్షేమ సంక్షేమ పరంగా మనిషి ముందడుగు వేస్తున్నడా లేక వెనుకడుగు వేస్తున్నాడా యని ఆలోచించవలసిన అవసరమెంతైనా యని యనిపిస్తోంది ఈ క్రొత్త సంవత్సరం సమీపిస్తోన్న సందర్భంగా.

ఇలా రాస్తున్నందుకు నేను సాంప్రదాయవాదినని స్టాంపు వేయకండి నాకు. నేను కాలంతో సంబంధం లేకుండా సత్సాంప్రదాయవాదిని. ఏ కాలంలోనైనా, ఎచటయినా, ఎవరి వలననైనా కాస్తోకూస్తో మంచి జరిగితే దానిని అభినందించేవాన్ని. దేశీయత, జాతీయత, భారతీయంటే మట్టికి చెందింది కాదు గట్టికి చెందిందని యనుకొనేవాన్ని. నవ్యత లేందే నవ్యత నిజమైన నవ్యత కాదని ఎంచేవాన్ని. నవ్యత అంటే జుట్టు, బొట్టు, తలకట్టే కాదు, పారదర్శకత, నీతి, నిజాయితీ కూడా యని తలచేవాన్ని. నవ్యత నవ్యత కొరకే, ఆధునికత ఆధునికత కొరకే ననే వర్గీయున్నీకాను, వర్ణీయున్నీ కాను. ఎచట కాస్త మంచి ఉన్నా, మంచి జరిగినా ఆ మంచిని మంచితనంతో గుర్తిస్తే, గౌరవిస్తే మంచి పెరుగుతుంది చెడు తరుగుతుందని భావించేవాన్ని.

"దేశమును ప్రేమించుమన్నా - మంచి యన్నది పెంచుమన్నా" యని యన్నాడు గురజాడ. మంచి యన్నది పెరగకుండా దేశాన్ని ప్రేమించడం సాధ్యం కాదేమోనని "మంచి యన్నది పెంచుమన్నా - దేశమును ప్రేమించుమన్నా" యని దానిని ఈ కాలానికి సరిపోవునట్లు వెనకది కాస్త ముందుకు తెచ్చి మీ అందరితో దానిని ఆశిస్తూ, ఆకాంక్షిస్తూ **'జయంతి'** వైపున మీకందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నాను.

**- డా. కొండలరావు వెల్చాల**

సంపాదకుడు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=792**

* * *

**Read Jayanthi Magazines @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=163**